


https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
07 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 298
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com

# జగన్ అరాచకాలతో జనం బెంబేలు

- పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య
- గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం
- రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు
- ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ
- మీడియా సమావేశంలో మండిపడ్డ హోంమంత్రి అనిత



అమరావతి,ఆగస్ట్6 తరంగాలు న్యూస్ :వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారమర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడియాకు ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. జగన్ పర్యటనల్లో సృష్టించిన అరాచకాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... తన రాజకీయం కోసం పేదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పరామర్శల పేరుతో విధ్వంసం, అరాచకం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ బూటకపు పరామర్శలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని

➢ మిగతా 2వ పేజిలో..



# జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా
- డిఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు
- పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు
- రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు
- జగన్ అరాచకాలను ఎప్పటికప్పడు ప్రజలకు వివరించాలి
- కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్6తరంగాలు న్యూస్ : జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు

➢ మిగతా 2వ పేజిలో..



# డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు

**బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

న్యూఢిల్లీ,ఆగస్ట్6తరంగాలు న్యూస్ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సహా కొన్ని డిజిటల్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశాన్ని కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007లో సవరణలు చేసే ఈ బిల్లు ద్వారా బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై రుసుములు వసూలు చేసే అవకాశం కల్పించనున్నారు. లోక్‌సభ ఆమోదించిన సవరణ బిల్లు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం నోట్గి÷ చేసే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ వసూలు చేయకుండా ఉన్న

➢ మిగతా 2వ పేజిలో..



# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

- అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్6 తరంగాలు న్యూస్ తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య

➢ మిగతా 2వ పేజిలో..

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

- ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
- తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
- జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం
- జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు



సిద్దిపేట,ఆగస్ట్6 తరంగాలు న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు

➢ మిగతా 2వ పేజిలో..

# జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,ఆగస్ట్6 తరంగాలు న్యూస్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. సిద్ధాంతకర్తగా తెలం గాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీల కమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- జైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం



మంచిర్యాల,ఆగస్ట్ 6తరంగాలు న్యూస్ సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగా ణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్

➢ మిగతా 2వ పేజిలో..

## సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగు తాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

## డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు

నిబంధనలో మార్పులు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, మౌలిక సదుపాయాల సంస్థలకు స్థిరమైన ఆదాయ మార్గాన్ని కల్పించడమే ఈ మార్పుల ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది. వినియోగదారులు, చిన్న వ్యాపారులపై పెద్ద భారం పడకుండా చిన్న మొత్తంలో రుసుములు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఈ బిల్లును చర్చ లేకుండానే ఆమోదించారు. ప్రస్తుతం జఖఎ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలపై ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే ప్రతిపాదిత చట్ట సవరణలతో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది.

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేందప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ÷ూఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

## టివోటి ట్రైనర్‌గా చిగురుమామిడి ప్రిన్సిపాల్

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మకు టీవోటీ ట్రైనర్‌గా ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ నూతన సిలబస్ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో జూనియర్ లెక్చరర్లకు టీవోటీ (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్ర విభాగానికి టీవోటీ ట్రైనర్‌గా ప్రిన్సిపల్ శశిధర్ శర్మ ఎంపికయ్యారు. ఈ శిక్షణ అనంతరం జిల్లాలోని భౌతిక శాస్త్ర జూనియర్ లెక్చరర్లకు నూతన సిలబస్‌కు అనుగుణంగా ప్రథమ సంవత్సరం ప్రాక్టికల్స్ నిర్వహణ డిజిటల్ విద్యా విన్యాసం ద్వారా బోధన విధానాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలను బోధించే పద్ధతులపై శిక్షణ అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎంపిక కావడం పట్ల చిగురు మామిడి సర్పంచ్ ఆకవరం భవాని, కళాశాల అధ్యాపకులు, కరీంనగర్ జిల్లా అధ్యాపకులు వ్యక్తం చేశారు.

## సుందరగిరిలో రోడ్డు విస్తరణ పనులు

- హైకోర్టులో ఇళ్లు కోల్పోతున్న బాధితుల పిటిషన్
- స్టేటస్ కో విధించిన హైకోర్టు

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బాధిత కుటుంబాలు బైపాస్ నుండి రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా బాధిత కుటుంబాలకు యథాస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మొదటి విడతగా హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సుందరగిరిలో బాధితులు 11 మంది దాఖలు చేసిన రెడ్ పిటిషన్ పై ఆగస్టు 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిటిషన్ దారులకు హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు ఎలాంటి అధికారాలు ఉన్నాయని, గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని, అధికారులు చట్టపరమైన పక్రియ అనుసరించకుండా అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకోకుండా భవిష్యత్‌లో నాలుగు వరసలు, ఆరు వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచన లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు విస్తరణ పేరుతో ఆస్తులపై చర్యకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు పిటిషన్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా పడింది.

## విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

### కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి

### కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

న్యూఢిల్లీ,ఆగస్ట్6 దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది.

## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ పక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ పక్రియ మొదలవుతుంది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

## రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

### వేగంగా కారు డివైడర్‌నుఢీకొనడంతో ప్రమాదం

లక్నో,ఆగస్ట్6 ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళ్తుండగా.. ఝాన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జ య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు మహమ్మద్ ఉమర్, మహమ్మద్ అలీ ఇతర కేసుల్లో జైల్లో ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య కుట్రలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అతీక్ భార్య పర్వీన్ పరారీలో ఉంది. ఇప్పుడు అబన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకప్పుడు ఈ గ్యాంగ్‌స్టర్ కుటుంబం తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను నియంత్రించింది.

## పదవుల భర్తీలో కాంగ్రెస్ తీరు సరిగా లేదు

### పెదవి విరిచిన ఎమ్మెల్సీ కోదండరామ్

హైదరాబాద్,ఆగస్ట్6: పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు. ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సర్ అని విద్యార్థులే ప్రకటించుకున్నారని ఎమ్మెల్సీ కోదండరాం వివరించారు.

## జగన్ అరాచకాలతో జనం బెంబేలు

దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్యూప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారని్ ÷ర్ అయ్యారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు.

## మండలంలో ఇసుక, మొరం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా తహసీల్దార్ శ్రీనివాస్



**జఫర్గఢ్ ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు) :**మండలంలో సహజ వనరుల రక్షణే ధ్యేయంగా, ఇసుక, మొరం అక్రమ రవాణాను అడ్డుకోవడానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు జఫర్‌గఢ్ తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిఘా,నిబంధనల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. 24 గంటల నిఘా మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్, కోనాయిచలం, తిడగు గ్రామాల మీదుగా ప్రవహిస్తున్న ఆకేరు వాగు ప్రాంతాలలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి రాత్రింబవళ్లు 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నాము. కఠిన చర్యలు ఢ భారీ జరిమానాలు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మొరం లేదా మట్టిని తరలిస్తే వాహనాలను పోలీసుల సహకారంతో సీజ్ చేయడం జరుగుతుంది. ఇప్పటికే పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం జరిమానాలు విధిస్తున్నాము. ఈ కఠిన చర్యల వల్ల ప్రస్తుతం మండలంలో అక్రమ రవాణా దందా గణనీయంగా తగ్గుముఖం పట్టింది. మీసేవ ద్వారా అధికారిక బుకింగ్ ప్రజలు, నిర్మాణదారులు ఇసుక, మొరం కోసం మీసేవ కేంద్రాల ద్వారా అధికారికంగా బుకింగ్ చేసుకోవాలి. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ. 450, మరియు ఒక క్యూబిక్ మీటర్ మొరానికి రూ. 428 చొప్పున మీసేవలో చలాన్ ద్వారా డబ్బులు చెల్లించి రశీదు పొందాలి. ఉచిత ఇసుక సౌకర్యం ప్రభుత్వ నియమావళి ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ప్రభుత్వ అనుమతితో ఉచితంగా ఇసుకను పొందే అవకాశం కలదు. అనుమతి పత్రాలు, టోకెన్లు లేకుండా ఎవరైనా ఖనిజాలను రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దేవేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు ):**

జూలై నెల 28 వ తారీఖున జనగామ జిల్లా కేంద్రంలోని దర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి విజయ్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000మి రన్నింగ్,టి చరణ్ బైపిసి ద్వితీయ సంవత్సరం 400మి రన్నింగ్ మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ అయ్యారని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు. ఈనెల 7,8 తేదీల లో హనుమకొండ జిల్లా లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లిడాక్టర్ కే శ్రీకాంత్ పిఈటిలు బి రాజు, ఏ శ్రీనాథ్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులని అభినందించారు.

## 10 న జైలు బరోను జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు): కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 10న జైల్ బరోను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో, మండలంలోని రేగడి తండా, శంకర్ తండా అల్వార్ బండ తండ, దుర్గే తండా, కోనయి చలం,కూనూరు, గ్రామ సర్పంచులకు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం చేసుకోవడం మూలంగా ఆ దేశం నుండి పాలు, వంటనూనె, పత్తి, కూరగాయలు, దిగుమతి చేసుకోవడం వల్ల మన భారతదేశంలో ఉన్న రైతాంగం పూర్తిగా దివాలా తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ వాణిజ్య వ్యాపారం వల్ల మన దేశ రైతాంగాన్ని పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించదని దాని మూలంగా రైతాంగ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పేరు మార్చి కొత్త పేరుతో బిల్లు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి హామీ బిల్లుతో వ్యవసాయ కార్మికులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా లక్షలాదిమంది ప్రజానీకం జైల్ భరో కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, సీఐటీయూ మండల నాయకులుకాట సుధాకర్. శ్యాగ యాదగిరి, బంగారు చిరంజీవి ,రాజు, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహవాస కూడిక





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం** నేలకొండపల్లి న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహవాస కూడిక పాస్టర్ జేమ్స్ దగ్గర నేలకొండపల్లిలో పాస్టర్ ప్రశాంత్ అధ్యక్షత వహించి ఘనంగా జరిపంచారు. ఈ ఫెలోషిప్ సహవాసంలో పాస్టర్ జేమ్స్ కుమారుడు ప్రశాంత్ బర్త్ డే ఘనంగా జరిగింది. ఈ కూడికలో అనేకమంది దైవ సేవకులు సేవకురాండ్రు పాల్గొన్నారు. దేశం కొరకు, రాష్ట్రాల కొరకు, నశించిపోతున్న ఆత్మల కొరకు దైవ సేవకులు, సేవకురాండ్రు విజ్ఞాపన ప్రార్థన చేశారు. పాస్టర్ ఆదాం క్రీస్తు బోధనలు ప్రకటించారు. దేవుడు ఏర్పాటు చేసుకున్న సేవకులు అందరూ కూడా నీతిగా , యదార్థముగా , దైవభక్తి కలిగి, దైవావేషము కలిగి క్రీస్తులో నిలబడుతూ... అనేకమంది ప్రజలను క్రీస్తు వైపు నడిపించాలని, పరలోక రాజ్యానికి వారసులుగా చేయాలని బోధించారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎలియాజర్, సెక్రటరీ పాస్టర్,బిషప్ సంతోష్ రెడ్డి, ట్రెజరర్ ఎజి రత్నం , గౌరవ అధ్యక్షులు పాస్టర్ యోహన్, తదితర సేవకులు సేవకురాండ్రు పాల్గొన్నారు.

## అరూర్ గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 06 తరంగాలు**

వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో గురువారం యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షుడిగా ఎర్ర సాయి గౌడ్,ఉపాధ్యక్షులు పాక మహేష్ యాదవ్,జీనుకల మచ్చగిరి యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మణిరాజ్ గౌడ్,జనరల్ సెక్రటరీ కొప్పుల మధు గౌడ్,జాయింట్ సెక్రటరీ బుర్ర శివ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీకర్ యాదవ్,కోశాధికారి చాడ రవి,వెంపటి శరత్,కార్యవర్గం సభ్యులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాక అధ్యక్షుడు బుర్ర నరసింహ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు బండారి మహిపాల్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆవుల స్వామి,మత్స్యగిరి గుట్ట ధర్మకర్త దామెర అనంత చారి,వార్డు మెంబర్లు రేఖ మచ్చగిరి,వేముల అనిల్, నాయకులు వి పెంటయ్య, కృష్ణ,నరేష్,రాజు, మహేష్ మచ్చగిరి,కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జరుగు జైల్ భరో జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 6** తెలంగాణ వలిగొండ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న కేంద్రకార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు చేపట్టిన జైల్ భరో ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం వలిగొండ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి,సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 10వ తేదీన జైల్ భరో కలెక్టర్ కార్యాలయాల ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే చర్యలు మరింత తీవ్రతరం చేస్తుందని స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కొత్త లేబర్ కోడులను అమలు చేస్తుందని రైతులకు గిట్టు బాటు ధరలను కల్పించడంలో స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి కనీస మద్దతు ధర అమలు జరపడం లేదన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన వి బి జి గ్రామ్ జీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు మరియు మూడు రంగాల బాధ్యులు ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండె కిష్టయ్య,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,మండల ఉపాధ్యక్షులు కల్యారి ముత్యాలు,భీమనబోయిన జంగయ్య,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాదారపు మల్లేశం,కొండె నరసింహ,రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు మంగ బాలయ్య, కందకట్ల సాయిరెడ్డి,హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ని జంగయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి ఉక్కుర్తి రాములు,కేవీపీస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్,వివిధ సంఘాల మండల నాయకులు చేగూరి నగేష్,కొండూరు సత్తయ్య,పోలేపాక శంకర్,మల్గ బీరప్ప,మద్దెల శంకరయ్య,కొమ్మిడి సత్తిరెడ్డి,బొడ్డు రాములు, గంగపురం వెంకటేశం,మల్గ కుమార్,పోలేపల్లి స్వామి,రాములు,ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 6 తరంగాలు** వలిగొండ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సిద్ధార్థ,ఈజీఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘన నివాళులు

- టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు
- తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్
- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమాన పరిరక్షణకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ ఉద్యమ తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమానికి సిద్ధాంతపరంగా దిశానిర్దేశం చేస్తూ, ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశవ్యాప్తంగా చాటి చెప్పి ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఒక అధ్యాపకుడిగా వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, హక్కుల పట్ల చైతన్యం కల్పించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, విజయ, కోమలి, వీరన్న, కృష్ణ, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రాజు, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరంల ప్రతినిధులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కి ఘన నివాళులర్పించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఆగస్టు. 0 6, తరంగాలు:**మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్, మరియు మున్సిపల్ కమీషనర్ వినోద్ కుమార్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ మహిళా జూనియర్,డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రైల్వే ప్లాట్ ఫామ్ టికెట్ లేదని జరిమానాలు విధించవద్దు

### స్టేషన్ మేనేజర్‌తో జార్జిరెడ్డిపి డి ఎస్ యు అయిసా ప్రతినిధుల చర్చ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలకు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థినులు రాకపోకలు సాగిస్తున్నారు. కళాశాలకు వెళ్లే క్రమంలో రైల్వే స్టేషన్ ఫుట్ పాత్ బ్రిడ్జి ప్లాట్ ఫామ్ మీదగా వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో అత్యుత్సాహంతో,చట్టాలు మారాయని విద్యార్థినులపై జరిమానాలు విధిస్తున్నారని, గుంజీలు తీయాలని వేధిస్తున్నారని తెలిసిన వెంటనే తెలిసిన వెంటనే జార్జిరెడ్డి పిడిఎసు యు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (అయిసా ) రాష్ట్ర సమన్వయకర్త జమ్మి అశోక్, జార్జిరెడ్డి పిడిఎసు యు జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల మరియు ప్రతినిధి బృందం వెళ్ళి ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసి సమస్యపై చర్చించడం జరిగింది.ఉమెన్స్ జూనియర్మరియు డిగ్రీ కళాశాలలో చదువుకునే వందలాది మంది విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు అనేక సంవత్సరాలుగా ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారని, రైల్వే చట్టాలు మారాయి, రూల్స్ మారాయి అంటు కళాశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ప్లాట్ ఫామ్ టికెట్ లేదని కారణం తో విద్యార్థులను ఆపి పైన్ కట్టండి అని వేధించటం, కట్టకపోతే గుంజీలు తీపిస్తామని బెదిరించడం ఇవి ఏ చట్టాల కిందికి వస్తాయని ప్రశ్నించారు, రైల్వే స్టేషన్ పక్కన కళాశాలలు నడుస్తున్నప్పుడు విద్యార్థులు ప్లాట్ఫామ్ నుంచి అటువైపు ఇటువైపు దాటటానికి రైల్వే అధికారులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ కలిసి పాస్ లు అందించాల్సి బాధ్యత రైల్వే చట్టాల్లో ఉంది అని గుర్తు చేశారు,దానితో పాటు ఫుట్ పాత్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి అనేది రైల్వే చట్టాల్లో ఉన్నది అని విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందం ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థి సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి స్టేషన్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులపై ఎలాంటి జరిమానాలు విధించకుండా సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అయిసా , జార్జిరెడ్డి పిడిఎసు యు విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందంలో కృష్ణవేణి ,హర్షిత,వర్ధిని ,అనూష,దివ్య, అఖిల,యక్షిత,స్పందన,సౌమ్య,రాజేశ్వరి,మహమూదా,రుకస్సానా,ఉష,కీర్తన,త్రిష,పూజిత,సాయిచరణ్య,నవ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం కేజీబీవీ నూతన భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

- విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఆగస్టు. 0 6,తరంగాలు:**15 రోజుల్లో కస్తూర్బా విద్యాలయం నూతన భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని, దాంట్లో భాగంగా అప్డేట్ ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యుత్ ఏడి తో డిఇఓ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం కేజీబీవీ నూతన భవన నిర్మాణాన్ని డిఇఓ సత్యనారాయణమూర్తి , జిఇసీఓ గాయత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన డిడి రెండు రోజుల్లో అందజేస్తామని డీఈవో ఏడికి తెలిపారు. అనంతరం కస్తూర్బా విద్యాలయం (కేజీబీవీ) ని వారు తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను తరగతి గదులను,పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్చార్జి ఎస్ఓ, ఏఎన్ఎం కు డిఇఓ సూచించారు. అనంతరం సి ఆర్ టి లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, ఇంగ్లీషులోనే బోధన చేయాలని, ఐఎఫ్ బి ప్యానల్స్ ఉపయోగించి బోధన చేయాలని నాణ్యమైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తరగతులను నిర్వహించాలని సూచించారు. విద్యార్థినుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇన్స్పైర్ లాంటి నామినేషన్లు పెంచాలని అన్నారు. పాఠశాల స్థాయిలో అమలవుతున్న ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలను విద్యార్థులచే చేయించాలని డిఇఓ సూచించారు. జిఈసిఓ గాయత్రి మాట్లాడుతూ లిప్ లో భాగంగా బేస్ లైన్ టెస్ట్ విద్యార్థులకు నిర్వహించి, రికార్డులను ఆన్లైన్ చేయాలని, ఎఫ్ ఏ-1 విషయాలవారీగా నిర్వహించాలని, వాటి రికార్డులు మెయింటైన్ చేయాలని ఆమె సూచించారు. వార్షిక, పాఠ్య, పీరియడ్ ప్రణాళికలు రాయాలని, పాఠశాల అంతర్ పర్యవేక్షణ తరం కొనసాగించాలని ఇన్చార్జి ఎస్ ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఓ అర్చన, సిఆర్టి లు, పిజి సిఆర్టీలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్‌లో వైభవంగా 'తీజ్' వేడుకలు





**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఆగస్టు. 06,తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని 16 వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీలో గురువారం తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే ఈ ఉత్సవాల్లో కాలనీ మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.?ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మున్సిపాలిటీ కౌన్సిలర్ 16 వార్డ్ వల్లందాస్ ఉమా రవి, 12వ వార్డు కౌన్సిలర్ వీరేష్ యాదవ్,ముఖ్య అతిథులుగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ బోనాలు తీజ్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.?ఈ వేడుకల్లో నాయకులు కనుకుల రాంబాబు, శ్రీరామ్ కిరణ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అజ్మీర్ దీప్లా,అజ్మీర రమేష్, భానోత్ కిషన్,చిట్ట సంపత్, అజ్మీరా రాజు, లతో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రతి గురువారం ప్రజావాణి ప్రక్రియలో భాగంగా 15 వ వారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి ప్రజలు సమస్యలతో వస్తున్నారని,దరఖాస్తుల ద్వారా సమస్యలను తెలుపుతున్నారని, అట్టి దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ద్వారా పరిష్కరిస్తున్నామని,కొన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని, ఈరోజు 18 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారు అనిల్ కుమార్ మూడుముంతల గంగరాజు యాదవ్ కొట్టే రాజశేఖర్,బండి మాధవరావు,నాయిని సునీత, దామా స్వరూప,పాటి నర్సయ్య,టి పి సి సి యస్ సి సెల్ వైస్ చైర్మన్ దర్జీ చెన్నారావు,పుచ్చకాయల సోమిరెడ్డి,గోవిందు శ్రీను ,హలావత్ అర్జున్,గంగిశెట్టి ప్రసాద్,బ్రహ్మారెడ్డి,మర్సకట్ల బాబు,కిలారు వెంకటరమణ,గజ్జి సూర్యనారాయణ,ఆజ్గర్,పురుషోత్తం ,మహమూద్,పంది రాజు గౌడ్ , ఫరీద్ ఖాద్రి ,తదితర నాయకులు పాల్గొన్నారు.



## కేసముద్రం మున్సిపాలిటీలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఆగస్ట్. 06,తరంగాలు:**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు గురువారం కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బానోత్ సునీత వెంకన్న, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం ప్రతిపత్తి మరియు సమగ్ర అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి." అని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ. శ్రీనివాస్ రావు, వార్డ్ కౌన్సిలర్లు దారావత్ కిషోర్, తరాల వీరేష్ యాదవ్, వల్లందాస్ ఉమా, కనుకుల సుభద్ర, బానోత్ అరుణ కుమారి, ఆగే రాము, పైరాల శరత్ యాదవ్, రావుల వినయ్, దూడపాక కృష్ణ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలమైన భవిష్యత్తుకు తల్లి పాలే పునాది

- కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఆగస్టు. 0 6,తరంగాలు:**బిడ్డల బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది అని కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బానోత్ సునీత వెంకన్న అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేకులతండా అంగన్వాడీ కేంద్రంలో, అంగన్వాడీ టీచర్ దుర్గ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడూతూ... పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, "డబ్బా పాలు వద్దు - తల్లిపాలే ముద్దు" అని పిలుపునిచ్చారు. అలాగే, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా మానసిక ఒత్తిడి తగ్గడమే కాకుండా, ప్రసవానంతర రక్తస్రావం తగ్గుతుందని ఆమె వివరించారు.?అనంతరం అంగన్వాడీ సిబ్బంది, అధికారులు మరియు స్థానిక మహిళలు కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్నను శాలువాతో ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీపీఓ కమలాదేవి, సెక్టార్ సూపర్వైజర్ సర్దార్ బి, అంగన్వాడీ టీచర్లు దుర్గ, రమణ, సరోజినీ దేవి, రామజమా, సుజాత, కవిత, స్నేహ, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శుక్రవారం , 07 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## తెలంగాణ మహనీయులకు ఘన నివాళి



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఆగస్టు. 06,తరంగాలు:** శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, తెలంగాణ యుద్ధనౌక, ప్రజాకవి గద్దర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ...ప్రొఫెసర్ జయశంకర్ సేవలు అమూల్యం: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పోరాడారని కొనియాడారు.తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా విశ్లేషించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా చాటిచెప్పిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బలమైన పునాదులుగా నిలిచాయని వివరించారు.?ప్రజా చైతన్యానికి ప్రతీక గద్దర్: ప్రజాకవి గద్దర్ తన పాటలతో, సాహిత్యంతో సామాన్య ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజా కళాకారుడని పవిత్రంగా గుర్తుచేసుకున్నారు. ఆయన పాటలు ఉద్యమానికి ఊపిరిపోసి ప్రజల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించాయని చెప్పారు.ద ?విద్యార్థులు ఈ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి మంచి విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు ):తెలంగాణ** స్ఫూర్తి ప్రదాత చివరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బ్రతికిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ తిమ్మంపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ చాడ కవిత రాజేందర్ రెడ్డి ఉప సర్పంచ్ మండల రాకేష్ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు వార్డు మెంబర్స్ ఘన నివాళులు అర్పిస్తున్నాము

## ఇల్లందు ఎంపీఓ గా నూతన బాధ్యతలు చేపట్టిన రామారావు కి సన్మానం



**ఇల్లందు ప్రతినిధి ఆగస్ట్ 6, ( తరంగాలు):** ఇల్లందు మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రామారావు ని గురువారం తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్,మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు, జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,ఎలక రాధాకృష్ణ,మండల నాయకులు పి. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు కలెక్టర్ అంకిత్ నివాళి

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 6:**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా నివాళు లర్పించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజాసేవలో అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదకర నుయ్యి ని పుడ్చేసి మాట నిలబెట్టుకున్న సర్పంచ్





**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 6,( తరంగాలు):** ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ ప్రక్కన గత బిఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టర్ పనుల నిమిత్తం ప్రధాన రహదారి ప్రక్కన పెద్ద నుయ్యి తీసి వదిలేయడంతో, ప్రజలు ఈ రహదారి గుండా నడిచేందుకు భయోందనలకు గురయ్యేవారని, అలాంటి నుయ్యి ని ఎవరు పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో పది టిప్పర్ల మట్టితో కొంతమేర పూడ్చివేయడం జరిగిందని, అలాగే పంచాయతీ ప్రజలు ఈ రహదారి గుండా నడిచేందుకు వీలుగా ఇరువైపుల చెట్లను తొలగించారని సర్పంచ్ పాయం స్వాతి తెలిపారు. రహదారిపై మట్టి తొలగించి ప్రమాదకర నుయ్యి ని పూడ్చిచేయించినా సర్పంచికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బండౌతపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గా సీనపెల్లి బాబు






**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయం మేరకు ఛ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం లోని , బండౌ తాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు గా సినపెల్లి బాబు ను నియమించడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకత్వం మొత్తం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, లిఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్ధన్నపేట వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామెర ప్రశాంత్ పోశాల వెంకన్న గౌడ్ తో పాటుగా తిరుగుతూ లిసినపెల్లి బాబు అధ్యక్షులుగా ఎన్నుకలు నిర్వహించి నియామకాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ,సర్పంచ్ పింగళి నాగమణి,ఉప సర్పంచ్ నాంపేల్లి రవీందర్, రామచంద్రా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీగల సునీత గౌడ్,పాల్గొన్నారు.

# భద్రాచలం-వాజేడు రహదారికి మోక్షం కల్పించండి

### వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి: ఏపీ ఆర్అండ్‌బీ మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తిలి

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 06**

100 కి.మీ. ప్రయాణానికే మూడు గంటలు.. ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మలలిభద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు--భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని, అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై మంత్రి జనార్దన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భద్రాచలం--వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. భద్రాచలం నుంచి ఏటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఏటపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాద్రి డివిజన్ పరిధిలో రూ.67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు. సుబ్బంపేట నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ.44 కోట్లతో నిర్మించనున్నారు. మొత్తం 112.6 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.115.28 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది.ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ చీఫ్ ఇంజినీర్ బీవీ రావు పర్యవేక్షించనుండగా, భద్రాచలం, ములుగు ఈఈలు క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు.



## మాతృ మరణాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 6:** జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇటీవల నమోదైన మాతృ మరణాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వహించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, సకాలంలో వైద్య సేవలు, రిఫరల్ సౌకర్యాలు, 108 అంబులెన్స్ సేవలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి సేవలను మరింత బలోపేతం చేయాలని



ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డా. తుకారం రాథోడ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న అక్రమ మట్టి దందా

- బైండోవర్ చేసినా మట్టి దందా వదలని మట్టి మాఫియాగాళ్లు
- అక్రమ మట్టి తవ్వకాలపై నిరంతర నిఘా, బాధ్యులపై కఠిన చర్యలేవి

**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:06(తరంగాలు)**

ఖానాపురం మండలంలో గత కొన్ని నెలలుగా సాగుతున్న అక్రమ మట్టితవ్వకాలు, తరలింపు వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. అసైన్డ్ భూములు, అటవీ భూములు, ఇతర ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి వ్యాపారం చేస్తున్న వారిపై గతంలో అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ అక్రమ దందా మాత్రం ఆగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.గత ఏప్రిల్ 20న అక్రమ మట్టి తరలింపుకు పాల్పడిన పలువురిపై ఖానాపురం పోలీసులు కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన విషయం తెలిసిందే. మరోసారి అదే నేరానికి పాల్పడితే



భారీ మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉన్నప్పటికీ కొందరు అక్రమ వ్యాపారులు మాత్రం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా యథావిధిగా మట్టి తరలింపును



కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఇటీవల టూ03 ఖజ 0211 నంబర్ గల టిప్పర్ ద్వారా అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల కింది స్థాయి సిబ్బంది ద్వారా ముందస్తు సమాచారం అందుకుంటూ, అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో వాహనాలను అక్కడి నుంచి తరలిస్తూ అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే బైండోవర్ అయిన వ్యక్తులే మళ్లీ అదే అక్రమ తవ్వకాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలు రావడం అధికార యంత్రాంగంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అక్రమ మట్టి మాఫియాపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని దందాకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఒకసారి పట్టుబడిన వారే మళ్లీ అదే నేరానికి పాల్పడుతున్న పరిస్థితి ఉంటే, బైండోవర్ చర్యల ప్రభావం ఎంతవరకు ఉందనే ప్రశ్న తలెత్తుతోంది. అక్రమ మట్టి తవ్వకాలపై నిరంతర నిఘా, బాధ్యులపై కఠిన చర్యలే శాశ్వత పరిష్కారమని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది.ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది. సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు.తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే



ఉంది.రూ.14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.

# మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷–లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నవంబర్ 6న రామాయణ విడుదల

**అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం**




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

## తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

**కూతురు నీహారిక నిర్మాతగా యదువంశీ మూవీ**



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు.ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. తొలిసారి రియల్ లైఫ్ తండ్రీకొడుకులు వెండితెరపై కలిసి కనిపించనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'కొరియన్ కనకరాజు' తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌లో 'బరి' మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఆవారపన్‌కు సీక్వెల్ రెడీ




2007లో విడుదలైన క్లాసిక్ యాక్షన్ డ్రామా 'ఆవారపన్'. ఇమ్రాన్ హాష్మీ, దిశాపటానీ నటించిన ఈ సినిమాకు 19 ఏళ్ల తర్వాత సీక్వెల్ తెరకెక్కింది. ఆగస్టు 14న ఈ 'ఆవారపన్ – 2' థియేటర్‌లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శివమ్ పండిట్ పాత్రలో ఇమ్రాన్ తిరిగి వస్తున్నాడంటూ వీడియోను పంచుకుంది. నితిన్ కక్కర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 07 ఆగస్టు, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ప్రజారోగ్య సేవల్లో బాధ్యతగా పనిచేయాలి

- పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి
- మందులు,వ్యాక్సిన్ల లభ్యతపై ప్రత్యేక దృష్టి
- 24/7 ప్రసవ సేవలు పకడ్బందీగా నిర్వహించాలి
- వైద్యసేవల్లో ఫార్మసీ,నర్సింగ్ సిబ్బంది కీలకం
- హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. అప్పయ్య



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు** : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఫార్మసీ ఆఫీసర్లు, నర్సింగ్ ఆఫీసర్లు తమ వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు.
ఈ మేరకు కలెక్టరేట్‌లో నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్లతో ఆయన వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు.ఫార్మసీ ఆఫీసర్ల సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఈ–ఔషధి పోర్టల్‌లో మందుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలోని ఆరోగ్య ఉపకేంద్రాలకు అవసరమైన మందులను సకాలంలో అందించాలని సూచించారు.పేషెంట్లకు మందులను ఎలా, ఎప్పుడు వినియోగించాలో స్పష్టంగా వివరించాలని తెలిపారు. వ్యాక్సిన్లను నిర్దేశిత ఉష్ణోగ్రతలో భద్రపరచాలని, ఈ–విన్ పోర్టల్‌లో వ్యాక్సిన్ పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. సంబంధిత ఆరోగ్య పోర్టల్‌లో వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24/7 సాధారణ ప్రసవాలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవం కోసం ప్రయత్నిస్తూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే పేషెంట్లను మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేయాలని తెలిపారు.ఫార్మసీ ఆఫీసర్ అందుబాటులో లేని సమయంలో నర్సింగ్ సిబ్బంది వ్యాక్సిన్ల భద్రత, పంపిణీతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను పూర్తి స్థాయిలో నిర్వహించాలని, ఎన్‌సీడీ నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు.ఈ సమావేశాల్లో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఏహెచ్‌వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రజిత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీకృష్ణారావు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మురళి, డెమో అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం





- ఫీజు బకాయిలు చెల్లించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి
- "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి
- తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని పలు కళాశాలల్లో బీజేవైఎం నిరసనలు

**హనుమకొండ, ఆగస్టు 6 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) హనుమకొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమంలో రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణ యువతకు శాపంగా మారిందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందకపోవడం, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు.
తమ హక్కుల కోసం, న్యాయమైన డిమాండ్ల కోసం ప్రశ్నించే విద్యార్థులు, నిరుద్యోగులను ప్రభుత్వం క్రిమినల్స్‌గా ముద్ర వేయడం అత్యంత దారుణమని రావు పద్మ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ, బీజేవైఎం నిరంతరం పోరాడుతాయని స్పష్టం చేశారు.ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు భద్రత కల్పించే వరకు ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకువస్తామని, అవసరమైతే రాజీలేని పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం చేపట్టే ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్రీరాం రెడ్డి, బండి భాస్కర్, రాము గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు : భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో భూభారతి పోర్టల్ ద్వారా మాడ్యూల్స్ కు సంబంధించిన అంశాలపై జిల్లాలోని 14 మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న జూనియర్ అసిస్టెంట్లను ఉద్దేశించి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన అన్ని అంశాలపై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన తో ఉండాలని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్ కు సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెండెంట్ జి. నాగరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు "తెలంగాణకు మార్గదర్శకం"





- జయశంకర్ సేవలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు** :జయశంకర్ సార్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం అని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పడంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను లోతుగా అధ్యయనం చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను బలంగా వివరించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, తెలంగాణ సమాజం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేయడమే జయశంకర్ సార్‌కు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కమ్మం కృష్ణ, కౌన్సిలర్ బెజ్జం పాపారావు, మున్సిపల్ అధికారులు, నాయకులు నేతవాత్ రాజేందర్, అన్నమనేని కమలాకర్ రావు, అనిమిరెడ్డి రాంచంద్రరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ల

# టివోటి ట్రైనర్‌గా చిగురుమామిడి ప్రిన్సిపాల్

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మకు టీవోటీ ట్రైనర్‌గా ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ నూతన సిలబస్ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో జూనియర్ లెక్చరర్లకు టీవోటీ (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్ర విభాగానికి టీవోటీ ట్రైనర్‌గా ప్రిన్సిపల్ శశిధర్ శర్మ ఎంపికయ్యారు. ఈ శిక్షణ అనంతరం జిల్లాలోని భౌతిక శాస్త్ర జూనియర్ లెక్చరర్లకు నూతన సిలబస్‌కు అనుగుణంగా ప్రథమ సంవత్సరం ప్రాక్టికల్స్ నిర్వహణ డిజిటల్ విద్యా విన్యాసం ద్వారా బోధన విధానాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలను బోధించే పద్ధతులపై శిక్షణ అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎంపిక కావడం పట్ల చిగురు మామిడి సర్పంచ్ ఆకవరం భవాని, కళాశాల అధ్యాపకులు, కరీంనగర్ జిల్లా అధ్యాపకులు వ్యక్తం చేశారు.

# జిల్లాలో భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి



**హనుమకొండ ప్రతినిధి , ఆగస్టు 6, తరంగాలు**
హనుమకొండ జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను మరింత వేగవంతం చేయాలని భూములు కొలతల శాఖ అధికారులు,సర్వేయర్లను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో భూముల రీసర్వే పురోగతిపై భూములు కొలతలు శాఖ అధికారులు, సర్వేయర్లు, లైసెన్సుడ్ సర్వేయర్లతో ఇన్చార్జి కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని 9 మండలాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ఎంతవరకు పూర్తయిందనే వివరాలను భూములు కొలతలు శాఖ అధికారులు, సర్వేయర్లను ఇన్చార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూముల రీ సర్వేకు రైతులు సహకరిస్తున్నారని, భూ సమస్యలు పరిష్కారం అవుతుండడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని సర్వేయర్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే 9 మండలాలలో భూముల రీ సర్వే జరుగుతున్న జిల్లాగా హనుమకొండ జిల్లాకు గుర్తింపు ఉందని, కాబట్టి రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సర్వేయర్లు భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయడంలో లైసెన్సుడ్ సర్వేయర్ల సహకారం తీసుకోవాలన్నారు. భూముల రీ సర్వే తో భూ సమస్యలు తొలగిపోతుండడంతో రైతులు సంతోషంగా ఉన్నారని, గ్రామాలలో రీ సర్వే బృందాలకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న భూ రీసర్వే వేగవంతంగా జరుగుతుందని, సర్వేయర్ల పనితీరు బాగుందని తెలిపారు.ఈ సమావేశంలో భూములు కొలతల శాఖ ఏడి నూర్ సింగ్, డిఐలు సారంగపాణి, రాజనర్సయ్య, సర్వేయర్లు లైసెన్సుడ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

•ఖుష్ మహల్ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
•అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
•సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశం



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 6, తరంగాలు:** ఖిలా వరంగల్‌లోని ఖుష్ మహల్ వేదికగా ఆగస్టు 15న నిర్వహించనున్న పంద్రాగస్టు వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వేడుకల నిర్వహణ, వేదిక ఏర్పాట్లు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పంద్రాగస్టు వేడుకలకు వచ్చే ప్రజలు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి వేడుకలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు ఆదర్శనీయం

•తెలంగాణ సాధనలో ఆయన కృషి చిరస్మరణీయం: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఆగస్టు 6 (తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషి, సేవలు, త్యాగాలు భావితరాలకు ఆదర్శనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## సుందరగిరిలో రోడ్డు విస్తరణ పనులు

•హైకోర్టులో ఇళ్లు కోల్పోతున్న బాధితుల పిటిషన్
•స్టేటస్ కో విధించిన హైకోర్టు

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బాధిత కుటుంబాలు బైపాస్ నుండి రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా బాధిత కుటుంబాలకు యథాస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మొదటి విడతగా హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సుందరగిరిలో బాధితులు 11 మంది దాఖలు చేసిన రెడ్ పిటిషన్ పై ఆగస్టు 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిటిషన్ దారులకు హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు ఎలాంటి అధికారాలు ఉన్నాయని, గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని, అధికారులు చట్టపరమైన పక్రియ అనుసరించకుండా అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకోకుండా భవిష్యత్‌లో నాలుగు వరసలు, ఆరు వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచన లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు విస్తరణ పేరుతో ఆస్తులపై చర్యకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు పిటిషన్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా పడింది

# వైరల్ హెపటైటిస్ నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి





• వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు :** వైరల్ హెపటైటిస్ నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ వైరల్ హెపటైటిస్ నియంత్రణ కార్యక్రమం అమలులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హై-రిస్క్ గ్రూపులకు హెపటైటిస్-బి వ్యాక్సినేషన్‌ను పూర్తి స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఈ వ్యాప్తిని నివారించేందుకు తాగునీటి వనరుల క్లోరినేషన్‌ను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. హెపటైటిస్ లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, రక్తదాతలకు తప్పనిసరిగా హెపటైటిస్ స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. హై-రిస్క్ గ్రూపులతో పాటు సాధారణ ప్రజల్లో కూడా హెపటైటిస్ వ్యాధిపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో వైరల్ హెపటైటిస్ నియంత్రణ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసి, వ్యాధి నివారణకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దామోదరి, జిల్లా వైరల్ హెపటైటిస్ నోడల్ అధికారి డాక్టర్ ఉష, డీసీహెచ్‌ఎస్ వర్ధన్నపేట డాక్టర్ రాంమూర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వర్ధన్నపేట డాక్టర్ రాజమౌళి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి డాక్టర్ సంయుక్త, సభ్యులు స్వప్న మాధురి, లైలా, చందు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలు,కేజీబీవీల్లో నాణ్యమైన వసతులు కల్పించాలి





•ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ నివేదికలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష

**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 6 (తరంగాలు):** ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆయా విద్యాసంస్థల పర్యవేక్షణ కోసం జిల్లా, మండల స్థాయిలో నియమించిన ప్రత్యేక అధికారులు, ఇన్‌చార్జీల పర్యవేక్షణ నివేదికలపై గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుభ్రత, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర మౌలిక వసతుల అమలు తీరును కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని 74 ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో బుధవారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలపై రూపొందించిన నివేదికలను ఆమె పరిశీలించారు. నివేదికల్లో గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, వసతుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డీబీసీడీవో పుష్పలత, డీఎంహెచ్‌వో రాజిరెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ

•రైతులకు సకాలంలో సాంకేతిక సూచనలు అందించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 6, తరంగాలు :** వర్షాకాలంలో ఎల్‌నినో ప్రభావం ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక (కాంటింజెన్సీ ప్లాన్)ను పకడ్బందీగా అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల జిల్లా, క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, రైతులకు అందించాల్సిన సహాయంపై సమీక్షించారు. వర్షపాతాన్ని నిరంతరం పర్యవేక్షించాలివర్షపాతం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు సకాలంలో సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు. తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలకు అనువైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి వినియోగంలో పొదుపు పద్ధతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. పంటలపై వ్యాధులు, తెగుళ్ల నివారణకు ముందస్తు చర్యలుపంటల్లో వ్యాధులు, తెగుళ్లు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో రైతులతో అధికారులు నిరంతరం సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులు తోటల సంరక్షణ, సూక్ష్మ సాగునీటి పద్ధతుల వినియోగంపై రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు పశువైద్య సేవలు, అవసరమైన మందులు, మేత నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల సమన్వయంతో ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించాలివ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలాజీతో పాటు సంబంధిత శాఖల జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

## ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులకు సీపీ అభినందనలు

•కానిస్టేబుళ్లు సంపత్, గోవర్ధన్‌కు నగదు పురస్కారంతో సత్కారం



**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 6, తరంగాలు:**
ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడి, సకాలంలో ఆసుపత్రికి తరలించడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మడికొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు సంపత్, గోవర్ధన్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి అభినందించి నగదు పురస్కారంతో సత్కరించారు.రెండు రోజుల క్రితం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేట గ్రామ సమీపంలోని సాయినాథ్ వెంచర్ వద్ద కరీమాబాద్‌కు చెందిన మెరుగు పవన్ ఆర్థిక సమస్యల కారణంగా తనకు తాను హాని చేసుకునే ప్రయత్నం చేసిన ఘటనను పోలీసులు గుర్తించారు. ఈ సమయంలో కానిస్టేబుళ్లు సంపత్, గోవర్ధన్ వెంటనే స్పందించి ధైర్యసాహసాలతో అతడిని రక్షించి, సకాలంలో ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించారు.వారి సేవలను గుర్తించిన పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించి నగదు పురస్కారంతో సత్కరించారు.ఈ సందర్భంగా సీపీ శ్వేతారెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడటం ఎంతో గొప్ప విషయమని, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచే పోలీసు సిబ్బందిని తప్పనిసరిగా గుర్తించి ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రజల భద్రత, ప్రాణరక్షణ విషయంలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, మడికొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, ఎస్ఐలు రాజబాబు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై శ్రద్ధపెట్టని పార్లమెంటు !

హైదరాబాద్, పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సన విషయాలను ఈ పద్దతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకఢ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి.

# తెలంగాణ కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్





•ఆయన ఆశయాల సాధనే నిజమైన నివాళి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ ప్రతినిధి , ఆగస్టు 6, తరంగాలు:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తన జీవిత లక్ష్యంగా భావించి, జీవితాంతం తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేసిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు.మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే తెలంగాణ కోసం ఉద్యమించిన జయశంకర్, పదవీ విరమణ అనంతరం కూడా తెలంగాణ సాధన కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవసరాన్ని చాటిచెప్పారని అన్నారు.శ్రీకాంత్‌చారి వంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. మరో 7 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ ద్వారా మరింత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఏర్పాటైన తర్వాత సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు.ఆగిపోయిన ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు తిరిగి కొనసాగుతున్నాయని, ఇప్పటికే 700 మీటర్ల పనులు పూర్తయ్యాయని చెప్పారు. 2028 ఆగస్టు నాటికి ఎస్‌-ఎల్‌బీసీని పూర్తి చేసి దేవరకొండ నుంచి బ్రాహ్మణ వెల్లెముల వరకు సాగునీరు అందిస్తామని, తద్వారా నల్గొండ జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.ఎంతటి కరువు వచ్చినా శ్రీశైలంలో డెడ్‌స్టోరేజీ ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ ద్వారా పంటలకు సాగునీరు అందేలా ప్రాజెక్టును డిజైన్ చేసినట్లు తెలిపారు. ఎస్‌-ఎల్‌బీసీతో పాటు పాలమూరు--రంగారెడ్డి, ఇతర సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని మంత్రి అన్నారు.ప్రపంచం ఉన్నంతకాలం జయశంకర్ పేరు చిరస్థాయిగాప్రపంచం ఉన్నంతకాలం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.తెలంగాణ చైతన్యానికి గద్దర్ పాటలు ఊపిరిగద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం కృషి చేసిన ప్రముఖుల్లో గద్దర్ ఒకరని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణలోని పల్లెపల్లెకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేస్తూ గద్దర్‌కు ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, ఆర్డీఓ వై. అశోక్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం





•సర్పంచ్ బేతి సాంబయ్య

•ప్రజా సంక్షేమమే జయశంకర్‌కు నిజమైన నివాళి

•వర్ధన్నపేట మండల అధ్యక్షులు తుల్లా కుమారస్వామి

**వర్ధన్నపేట ప్రతినిధి ,ఆగస్టు 6, తరంగాలు:** ఆచార్య జయశంకర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య అన్నారు.గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం, ప్రజల్లో తెలంగాణ భావజాలాన్ని నింపిన తీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.జయశంకర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజ అభివృద్ధి కోసం సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు.ప్రజా సంక్షేమమే జయశంకర్‌కు నిజమైన నివాళి -తూల్ల కుమారస్వామితెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి అన్నారు. తెలంగాణ సమాజం అభివృద్ధి చెందాలని, ప్రజలకు న్యాయం జరగాలని జీవితాంతం తపించిన మహనీయుడు జయశంకర్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, మాజీ డైరెక్టర్ పొట్లపెల్లి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు పిట్టల రాజు, సీనియర్ నాయకులు శ్రీరాంమోజు యాకంబ్రచారి, తాండ్ర రాజేందర్, బొడ్డుపెల్లి శ్రీకాంత్, రాయపురం సాంబయ్య, మునుకుంట్ల రాము, అనిల్, సిద్ధు, బేతి సాయి తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

•కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి

•కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

న్యూఢిల్లీ,ఆగస్ట్6 దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు. కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్ట్‌లు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు.